30)నాట

ప॥ ఎన్నిచేత లెన్నిగుణాలెన్ని భావాలు ॥

చ॥ యేమి లీలలు నటియించే వేమయ్య దేవుడా। భూమిలో జీవులనెల్ల బుట్టింపుచు।
ప్రేమతో మాటలాడే పిన్నవాడవూ గావు। నీ మహిమ లిన్నియూ నీకె తెలుసు ॥

చ॥ యెంతని వదరుకొనే విందిరా నాథుడా। అంతరంగముల నుండె అందరిలోన।
వింతలు లేవు నీకు వెఱ్ఱివాడవు గావు। యింతేసి విచారాలు యివి నీకె తెలుసు ॥

చ॥ చెలగి వరాలిచ్చేవు శ్రీవేంకట నాథుడా। తలకక నిన్ను గొల్చే దాసులకు।
అలరి నీవైతేను అశక్తుడవు గావు। నెలవైన నీ సుద్దులు నీకె తెలుసు ॥